# ప్రాసక్రీడలు

**శ్రీశ్రీ**

ప్రజా జీవితపుదారుల
పయనించే వారలు
రకరకాల విమర్శలకు
తలయొగ్గక తీరదు

*

వ్యక్తుల ప్రైవేటు బ్రతుకు
వారివారి సొంతం
పబ్లికులో నిలబడితే
ఏమైనా అంటాం

*

ఉన్నమాటలంటేనే
ఉలికిపాటు పడాలా
యథార్థాన్ని వాదించే
బంధువునే విడాలా

*

పత్రికలో కార్టూనులు
పడడం చూళ్ళేదూ
పద్యంలో ఆమాదిరి
పద్ధతి వీల్లేదూ

ముక్కుపచ్చలారని న
వ్యాంధ్రరాష్ట్ర శిశువు
మూలుగుతూ మూలనున్న
ముసలాడికి వధువు

*

ఆంధ్రమహాభార శకుని
అయ్యదేవర కాళుడు
ఆంధ్రమహాభారత శని
అర్థంలేని వాగుడు

*

పిల్లికి గంటను కట్టే
ఆఖువు తానెవడు
కళ్లకు గంతలు కట్టే
జీడికి రాజెవరు

*

ఎద్దుమార్కు పెద్దలెల్ల
గుద్దుకొనేటప్పుడు
గవినేరే పరిపాలన
కావించక తప్పదు